

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 24 జూలై 2026





## " వారణాసి"

### నా డ్రీమ్ టైటిల్‌ను స్వచ్ఛందంగా ఇచ్చేశాను

### - దర్శకుడు సుబ్బారెడ్డి

దర్శకుడు సుబ్బారెడ్డి తన వద్ద రిజిస్టర్ అయిన 'వారణాసి' సినిమా టైటిల్‌ను దర్శక దిగ్గజం ఎస్.ఎస్.రాజమౌళి మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న చిత్రానికి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్, దర్శకుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరశంకర్, దర్శకుడు సుబ్బారెడ్డి కలిసి ఇంటర్వ్యూలో చర్చించారు.

దర్శకుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ, 2023లో 'వారణాసి' టైటిల్‌ను తన బ్యానర్‌పై రిజిస్టర్ చేసుకుని ఆ కథపై పని ప్రారంభించానని తెలిపారు. అయితే అదే టైటిల్ రాజమౌళి సినిమా కోసం అవసరమైందని తెలిసిన తర్వాత, తెలుగు సినిమా గౌరవం దృష్ట్యా ఎలాంటి సందేహం లేకుండా ఇవ్వాలని నిర్ణయించుకున్నానన్నారు. తన అభిమాన హీరో మహేష్ బాబు, దర్శకుడు రాజమౌళి, నిర్మాత కేఎల్ నారాయణ కలిసి చేస్తున్న ఈ భారీ చిత్రానికి టైటిల్ ఇవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.





## #VenkyAnil5 (#NkrAR2)

## తొలి షెడ్యూల్ విజయవంతంగా పూర్తి

విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న #VenkyAnil5 (#NKRAR2) చిత్రం కోసం జతకట్టారు. 'షైన్ స్క్రీన్స్' బ్యానర్‌పై సాహు గారపాటి భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి.

ఈ సినిమా తొలి షెడ్యూల్ విజయవంతంగా పూర్తైంది. ఈ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్‌లో నిర్మించారు. వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, కీర్తి సురేష్ కృతి శెట్టి షూటింగ్ లో పాల్గొన్నారు.

ఈ షెడ్యూల్‌లో కీలకమైన టాకీ పార్ట్‌తో పాటు ఓ అద్భుతమైన పాటను చిత్రీకరించారు. చాలా ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కించారు. ఈ ఎపిసోడ్స్ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి.

## 'శ్రీ విష్ణు X రామ్ అబ్బరాజు 2' లో హీరోయిన్ గా సాక్షి మడోల్కర్

హిలేరియస్ బ్లాక్‌బస్టర్ సామజవరగమనను అందించిన తర్వాత కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి జతకట్టారు. ప్రతిష్టాత్మక పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్‌ను షేర్ చేశారు. ఈ చిత్రంలో సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమెకు టీమ్‌లోకి వెల్‌కమ్ చెబుతూ విడుదల చేసిన వీడియోలో షూటింగ్ స్పాట్‌లోని ఫన్ వైబ్‌ను చూపించారు. టీమ్ మొత్తం సరదాగా గడిపిన మూమెంట్స్‌తో ఈ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

## 'కర్మాఖ్య' ట్రైలర్ అద్భుతంగా ఉంది

### పెద్ద హిట్ అవుతుంది- విజయశాంతి



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న థ్రిల్లింగ్ 'కర్మాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ PVT LTD బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్, సాంగ్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. జూలై 31న ఈ చిత్రం గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ వేడుకకు లేడి సూపర్ స్టార్ విజయశాంతి ముఖ్య అతిథి హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ సినిమా టైటిల్ నాకు చాలా నచ్చింది. మొదట 'కామాఖ్య' అనే టైటిల్ చెప్పినప్పుడు చాలా పవర్‌ఫుల్‌గా అనిపించింది. కామాఖ్య అమ్మవారు పవర్ ఫుల్. ఖచ్చితంగా విజయం సాధిస్తుందని అనుకున్నాను. అయితే కొన్ని కారణాల వల్ల ఇప్పుడు 'కర్మాఖ్య' అని పెట్టారు.

## ఆగస్ట్ 1న రామ్ గోపాల్ వర్మ 'రక్త చరిత్ర 2' రీ రిలీజ్

### హీరో సూర్య బర్త్ డే సందర్భంగా రిలీజ్ అయిన ట్రైలర్

మాఫియా, హారర్, సస్పెన్స్ చిత్రాలను తీయడంతో పాటు యథార్థ ఘటనల నేపథ్య చిత్రాలను తెరకెక్కించడంలో రామ్ గోపాల్ వర్మది ఓ ప్రత్యేక శైలి. ఒకప్పుడు రాయలసీమ ఫ్యాక్షనిజంలో బద్ధ శత్రువులైన రెండు వేర్వేరు గ్రూపులకు చెందిన పరిటాల రవి, మద్దెల చెరువు సూరిలకు సంబంధించిన యథార్థ ఘటనల ఆధారంగా రామ్ గోపాల్ వర్మ గతంలో 'రక్త చరిత్ర' చిత్రాన్ని రెండు పార్ట్ లుగా తెరకెక్కించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎలాంటి ఒత్తిడులు, భయాలకు లొంగకుండా రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు సంచలనం సృష్టించాయి. నటీనటులు తమ, తమ పాత్రలలో ఒదిగిపోయిన విధానం, రామ్ గోపాల్ వర్మ టేకింగ్ , అప్పట్లో ఆయన ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీ ఈ చిత్రాలకు ఆయువు పట్టుగా నిలిచాయి.



Telugu Cinema Daily e-Paper
Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607



# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్ప విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 24 జూలై 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 24 జూలై 2026